



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 105


పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 31 జూలై 2024


## దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టండి

● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు





**అమరావతి,కలంకౌంటర్ :** ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందని...అయితే తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే, వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే....వైసీపీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజూవారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని....వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## మైన్స్ అండ్ ఎక్సైజ్ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష





**అమరావతి,కలంకౌంటర్ :** మైనింగ్ అండ్ ఎక్సైజ్ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని మూడో బ్లాకులోని ఛాంబర్‌లో ఎక్సైజ్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్‌తో సమీక్షించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, ఇసుక లభ్యత ఇతర వివరాలు తెలుసుకున్నారు.

## ప్రతిపక్ష హెూదా కోసం జగన్ పిటిషన్ : విచారణ వాయిదా

**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హెూదా కోసం వైసీపీ అధ్యక్షుడు జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరినట్లు జగన్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హెూదా కోసం వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలు వాయిదా వేసింది. తమకు ప్రతిపక్ష నేత హెూదాను ఇవ్వాలని వైసీపీ ఇప్పటికే స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జగన్ తరపు న్యాయవాది ఈ రోజు విచారణ సందర్భంగా హైకోర్టుకు తెలిపారు.

## వన్యప్రాణులను అక్రమ రవాణా చేసినా... అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా కఠిన చర్యలు

● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్









**మంగళగిరి, కలంకౌంటర్ :** రాష్ట్రంలో వన్య ప్రాణులను, జంతువులను వేటాడి, అక్రమ రవాణా చేసేవారిపై ఉపేక్షించవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని విజయపురి సౌత్ రేంజ్ అటవీ పరిధిలో వన్య ప్రాణి అలుగు (పంగోలియన్)ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకొనేటప్పుడు అటవీ శాఖ ఉద్యోగులపై దాడి ఘటనపై మంగళవారం ఉదయం ఆరా తీశారు. వన్య ప్రాణులను, అటవీ సంపదకు నష్టం కలిగించినా, అక్రమ రవాణా చేసినా, ఉద్యోగులపై దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం అరణ్య భవన్ లో నిర్వహించిన గ్లోబల్ టైగర్ డే కార్యక్రమంలో తను చదువుకొనే రోజుల్లో ఒంగోలులో అలుగును కొందరు వ్యక్తులు కొట్టి చంపడం జరిగిందనే విషయాన్ని ప్రస్తావించానని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మరోసారి ప్రస్తావించారు. విజయపురి సౌత్ అధికారులపై దాడి ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఉప ముఖ్యమంత్రి ఫోన్లో మాట్లాడారు. ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. ఉద్యోగులపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత పరిసరాల్లోని ప్రజలకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.







# కందుకూరుకు త్వరలో కృష్ణాజలాలు

● 350 కోట్లతో ప్రత్యేకకాలువ కోసం ప్రణాళిక ●సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు
● మూడునాలుగు నెలల్లో అభివృద్ధి పరుగులు తథ్యం ● కేవలం 11సీట్లు మిగిలినా జగన్ కు ఇంకా సిగ్గురాలేదు
● మోపాడు సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ● టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనసత్కారం





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గ చరిత్రలో బంపర్ మెజారిటీతో విజయం సాధించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు కందుకూరు మండలం మోపాడు గ్రామస్తులు మంగళవారం ఆత్మీయ సన్మానం చేశారు. గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామంలోని సాయిబాబా ఆలయం నుంచి రామాలయం వరకు తొలుత ర్యాలీ నిర్వహించి, అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యేను సన్మానించారు. చివరిగా శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగు, తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ తూర్పు కాలువ నుంచి, ప్రత్యేక కాలువ ఏర్పాటు ద్వారా కందుకూరు నియోజకవర్గానికి కృష్ణా జలాలను తీసుకువచ్చేలా దాదాపు 350 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. కనిగిరి, కందుకూరు, కొండపి నియోజకవర్గాలకు మేలు చేసే ఈ ప్రతిపాదన గురించి మ-ఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ గార్లకు వివరించగా, వారు స్పష్టమైన హామీ ఇచ్చారని తెలియజేశారు. ఇందుకు సంబంధించి త్వరలో సర్వే కూడా జరగబోతుందని, ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే కందుకూరు నియోజవర్గంలో తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రం గురించి, ప్రజల బాగోగుల గురించి టిడిపి ఇంతలా ఆలోచిస్తుంటే, వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇంకా తన వెకిలి బుద్ధితోనే ప్రవర్తిస్తున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. ఇద్దరు వైసిపి కార్యకర్తల గొడవ కారణంగా హత్య జరిగితే, దాన్ని టిడిపి మీదకు నెట్టివేసేందుకు కుట్రపన్నారని విమర్శించారు. దానికి తోడు దొంగే... దొంగా దొంగా



అన్నట్లుగా, ఢిల్లీలో ధర్నా చేయటం సిగ్గుచేటని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు విధ్వంస పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గందరగోళం చేసిన సైకో జగన్... ఇసుక, మద్యంతో వేలకోట్లు దోచుకున్న దోపిడిదారు జగన్... దాడులు, హత్యలతో ప్రజలను భయపెట్టిన క్రిమినల్ జగన్ కు... మరోసారి ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదని విమర్శించారు. మరోసారి జగన్ వస్తే, ఎలా ఉంటుందోనని ఊహించుకోవడానికే భయపడ్డ జనం, మహాకూటమిని ఆశీర్వదిస్తూ సంచలన తీర్పు ఇచ్చారని నాగేశ్వరరావు గుర్తుచేసారు. పక్కాఇళ్ల నిర్మాణానికి 4 లక్షలు మంజూరు చేయడం, అలాగే గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. మొదటినుంచి మోపాడు గ్రామం తెలుగుదేశం పార్టీని ఆదరిస్తోందని, ఈమధ్య ఎన్నికల్లో 274 ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి గ్రామస్తులు ప్రస్తావించగా, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండలం టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, పార్టీ నాయకులు తోకల నరసింహం, వీరయ్య, నాగినేని సురేష్, బొడపాటి నరసింహారావు, తన్నీరు ఏడుకొండలు, బొడపాటి నారాయణ, ఇంకా పలువురు నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుత్తణి మురుగన్ ఆలయం



**తిరుత్తణి (తమిళనాడు),కలంకౌంటర్ :** కొండపై ఉన్న దేవాలయం. ఆలయం మురుగన్ (కార్తికేయ)కి అంకితం ఆలయ కొండపై కి వెళ్లే మెట్టెలు సంవత్సరంలో 365 రోజులను సూచించే 365 మెట్లు ఉన్నాయి. ఈ ఆలయం మురుగన్ యొక్క ఆరు పవిత్ర దేవతలలో ఒకటి. ఈ ఆలయాన్ని 9వ శతాబ్దం-10వ శతాబ్దం లో పల్లవ రాజు నిర్మించాడని నమ్ముతారు. తరువాత చోళ రాజులచే ఆలయాన్ని పునరుద్ధరించారు. కథనం ప్రకారం.... దేవతల రాజు ఇంద్రుడు తన కుమార్తె అయిన దేవాయనైని స్కందుడికి ఇచ్చి వివాహం చేసాడు మరియు ఆమెతో పాటు తన వరకట్న నైవేద్యంలో భాగంగా తన ఏనుగు ఐరావతాన్ని సమర్పించాడని కూడా పురాణాలు చెబుతున్నాయి. ఐరావతం నిష్క్రమించిన తర్వాత ఇంద్రుడు తన సంపద క్షీణించడాన్ని కనుగొన్నాడు. సుబ్రమణ్యర్ తెల్ల ఏనుగును తిరిగి ఇవ్వడానికి ప్రతిపాదించినట్లు చెబుతారు, అయినప్పటికీ ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉన్న ఇంద్రుడు తాను చేసిన బహుమతిని అంగీకరించడానికి నిరాకరించాడు మరియు ఏనుగు తన దిశను ఎదుర్కొనాలని పట్టుబట్టాడు, అందువల్ల ఈ ఆలయంలోని ఏనుగు చిత్రం కూడా తూర్పు వైపు ఉంది. మరొక పురాణం ప్రకారం ఇంద్రుడు తన కుమార్తెల కట్నంలో భాగంగా చెప్పుల రాయిని సమర్పించాడు. ఈ రాయిపై తయారు చేసిన గంధం సుబ్రమణ్య చిత్రపటానికి పూయబడి, పూయబడిన పేస్ట్ ఔషధ విలువను పొందుతుందని చెబుతారు. తారకాసురన్ అనే రాక్షసుడు విసిరిన డిస్కస్‌ను స్కందుడు తన ఛాతీపై ధరించాడని, అందుకే ఈ ఆలయంలోని సుబ్రమణ్య చిత్రం ఛాతీ ప్రాంతంలో బోలుగా ఉందని పురాణాలు చెబుతున్నాయి. స్కందుడు విష్ణువుకు డిస్కస్‌ను బహుమతిగా ఇచ్చాడని కూడా పురాణాలు చెబుతున్నాయి (దయచేసి తిరువీజిమిళై, తిరుమలపేర్ కూడా చూడండి). స్కంద ఋషి అగస్త్యర్‌కు తమిళ జ్ఞానాన్ని అందించాడని నమ్ముతారు మరియు ఈ మందిరంలో ఆయన వీరమూర్తి, జ్ఞానమూర్తి, ఆచార్యమూర్తిగా కొలుస్తారు. రాముడు, రావణుడిని అంతం చేసిన తరువాత, రామేశ్వరంలో శివుడిని ఆరాధించాడు, ఆపై తిరుత్తణికి వచ్చాడు, ఇక్కడ ఉన్న సుబ్రహ్మణ్యుడిని ఆరాధించడం ద్వారా సంపూర్ణ మనశ్శాంతిని పొందాడు . ద్వాపర యుగంలో, అర్జునుడు తీర్థయాత్ర (పవిత్రమైన నిమజ్జనం కోసం తీర్థయాత్ర) కోసం దక్షిణానికి వెళ్లే మార్గంలో ఆయనకు ప్రార్థనలు చేయడం ద్వారా ఇక్కడ మన భగవంతుని అనుగ్రహాన్ని పొందాడు. విష్ణువు భగవంతుడిని ప్రార్థించాడు. శూరపద్మ సోదరుడు తారకాసురుడు అతని నుండి బలవంతంగా స్వాధీనం చేసుకున్న అతని శక్తివంతమైన చక్రం (పవిత్ర చక్రం), శంకు (పవిత్ర శంఖం) తిరిగి పొందాడు. ప్రణవాన్ని ('ఓం' మంత్రం) వివరించడంలో విఫలమైనందుకు మన ప్రభువు జైలు శిక్ష అనుభవించిన తరువాత బ్రహ్మ దేవుడు బ్రహ్మసోనై అని పిలువబడే పవిత్ర వసంతంలో భగవంతుడిని ప్రాయశ్చిత్తం చేసాడు. అతని అహంభావం కారణంగా మన ప్రభువు చేత కోల్పోయిన తన సృజనాత్మక పనిని తిరిగి పొందాడు. శివుడిని ఆరాధించడానికి కైలాస పర్వతానికి వెళ్లే మార్గంలో సుబ్రమణ్య స్వామిని ఆరాధించడం విస్మరించడంలో అహంకారం.తూర్పు ప్రవేశ ద్వారం చివరి మెట్లు. థనికై వద్ద భగవంతుడిని పూజించినప్పుడు, పాముల రాజు వాసుకి తన శారీరక గాయాలను నయం చేశాడు, సముద్ర మంథనం సమయంలో దేవతలు అసురులచే అమృతాన్ని (అమరత్వం యొక్క అమృతం) భద్రపరచడానికి క్షీరసాగరంలో మథనం చేసే ప్రక్రియలో ఇది జరిగింది. మంత్రోత్తర పర్వతాన్ని మథనానికి పునాదిగా పాము రాజు వాసుకిని తాడుగా ఉపయోగించారు. ఋషి అగస్త్యర్ ముని (పొటికై కొండకు చెందిన) తమిళ భాష దైవిక బహుమతితో ఆశీర్వదించబడినప్పుడు తానికై వద్ద మురుగను పూజించారు.

**భక్తుల కోసం ఆలయ సమయాలు..:** ఉదయం 6:00 నుండి రాత్రి 9:00 వరకు ఆలయ దర్శనం
**రెగ్యులర్ పూజ వివరాలు విశ్వరూప దర్శనం:** ఉదయం 6:00 గం.
కాల సంధి పూజ: 8:00 ఉదయం
**ఉచల కళా పూజ:** 12:00 ఉదయం
**సాయరచ్చై పూజ:** 5:00 సాయంత్రం
**అర్థజామ పూజ:** 8:00 రాత్రి
**పల్లియరై పూజ:** 8:45
**కలసంధి పూజ/ కాల సర్ప దోష పూజ:** ఉదయం 5:00 (ఆదివారం,మంగళవారం)
**తిరుత్తణి ఆలయానికి ఎలా చేరుకోవాలి...** తిరుపతి మరియు చెన్నై మధ్య నడిచే ఏదైనా బస్సులు, రైళ్లు తిరుత్తణి మీదుగా వెళ్తాయి. తిరుత్తణి ఆలయానికి సమీప విమానాశ్రయం తిరుపతిలో ఉంది. ఇది తిరుత్తణి నుండి 62 కి.మీ. తిరుపతి నుండి బస్సులు, రైలు వంటి వివిధ రవాణా సౌకర్యాలను సులభంగా పొందవచ్చు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మండలి రాజా



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆషాడ కృత్తిక ( ఆడికృత్తిక ) ను పురస్కరించుకుని మంగళవారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కుమారుడు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. వారికి వేద పండితులు, అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందించి సత్కరించారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆషాడ సారె

**తిరువూరు,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా తిరువూరు బైపాస్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి వారి దేవాలయంలో అమ్మవారికి సారె సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్లు సెక్రటరీలు ట్రెజరర్లు వాసవియన్లు పాల్గొన్నారు.



# రాజధాని కి రూ 4 లక్షలు విరాళం



**అమరావతి,కలంకౌంటర్ :** రాజధాని అమరావతి కోసం తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి చెక్ అందజేశారు. అమెరికాలోని న్యూ జెర్సీలో పనిచేస్తున్న మధుస్మిత అమరావతికి తనవంతు సహకారంగా ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుస్మితను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరు రాజధాని నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని సిఎం పిలుపునిచ్చారు.

# రాజకీయ పార్టీ పెడుతున్న ప్రశాంత్ కిషోర్

● "జన్ సురాజ్ పార్టీ" గా పేరు



**విజయవాడ, కలంకౌంటర్ :** బీహార్ వేదికగా మ-రో పార్టీ రాబోతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించ బోతున్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 'జన్ సురాజ్' పేరుతో పార్టీని స్థాపించ బోతున్నట్లు ఆయన ఆదివారం వెల్లడించారు. లక్ష మంది ఆఫీస్ బేరర్లతో తన పార్టీ ప్రారంభం అవుతున్నాని వెల్లడించారు. పాట్నాలోని బాపు సభాఘర్‌లో జన్ సూరాజ్ ప్రచారం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న పార్టీని ప్రారంభిస్తున్నామని చెప్పారు. తాను జన్ సురాజ్ పార్టీకి నాయకత్వం వహించనని, పార్టీ సభ్యుల నుంచే నాయకులను ఎన్నుకుంటానని ఆయన చెప్పారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు లేదా ఆరోగ్య సంరక్షణ కోసం బీహార్‌కు చెందిన తరువాతి తరం ప్రజలు రాష్ట్రం వెలుపలకు వెళ్లకుండా ఉండేలా కృషి చేయాలని ప్రశాంత్ కిషోర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం మీరు కష్టపడాలని ప్రసంగంలో చెప్పారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి 20 వం-కు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేష్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్ని ఉంటారని కిషోర్ తెలిపారు.




# కొత్తపట్నం పోలీస్ స్టేషన్, మెరైన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్.

-ఒంగోలు,కలంకౌంటర్ :




# విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేసిన కొలికపూడి

● తిరువూరు జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.



**తిరువూరు,కలంకౌంటర్ :** పాఠశాల లోని 550మంది విద్యార్థినులకు తన సొంత నిధులతో డ్రస్ మెటీరియల్ పంపిణీ చేసిన ఎంఎల్ఏ కొలిక పూడి.. చదువుల్లో ఉన్నతంగా రాణించాలని అప్పుడే బంగారు భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు. చదువుకునే విద్యార్థులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో రహదారి నిర్మాణానికి త్వరలోనే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

# విశాఖ జిల్లా మధురవాడలో 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం

● జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం టెండర్ డాక్యుమెంట్ల దాఖలు ● ఆసక్తి గల బిడ్డర్లు, సాధారణ ప్రజలు, స్టేక్ హోల్డర్ లు తమ సలహాలు, రిమార్కులు, అభ్యంతరాలు 6 ఆగస్టు, 2024 న సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని సూచన ● రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖారాణి,ఐఏఎస్



**విజయవాడ, కలంకౌంటర్ :** విశాఖపట్నం జిల్లా మధురవాడలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున టెండర్లు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్, జి.రేఖారాణి,ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్కీం ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ 2023-24లో భాగంగా విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 426/2 లో ఉన్న 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున టెండర్ల ఆహ్వానానికి ప్రతిపాదన చేయడం జరిగిందని వివరించారు. సదరు టెండర్ డాక్యుమెంట్లు జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం దాఖలు చేశామన్నారు. ఆసక్తి గల బిడ్డర్లు మరియు సాధారణ ప్రజలతో సహా స్టేక్ హోల్డర్ లు అందరూ ఏవైనా సలహాలు, రిమార్కులు మరియు అభ్యంతరాలు ఉంటే జ్యుడీషియల్ ప్రివ్యూకి http://judicialpreview.ap.gov.in, http://handlooms. ap.gov.in మరియు apjudicialpreview@gmail.com, handlooms_textiles@yahoo.com ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా ఈ మెయిల్ ద్వారా 6 ఆగస్టు, 2024 (మంగళవారం) సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని సూచించారు. ఇదే వెబ్ సైట్ లో ప్రజలు టెండర్ డాక్యుమెంట్ ను చూడవచ్చని తెలిపారు.



అంతర్జాతీయ మానవ రవాణా నిషేధ రోజు సందర్బంగా తిరువూరు డిగ్రీ కాలేజీ లో మానవ అక్రమ రవాణా ,డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కే మోతిలాల్ ,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ సింధూర, ఏ పి పి బడేమియా వివరించారు.బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ,లాయర్స్ , కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

-తిరువూరు,కలంకౌంటర్ :

# కృష్ణా డెల్టాలోని చివరి ఎకరాకు కూడా నీరందిస్తాం

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కృష్ణా డెల్టాకు నీటి సమస్య
- కృష్ణా జిల్లా సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా డెల్టాలోని చివరి ఎకరా ఆయకట్టుకు కూడా సాగునీరిందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, వర్ల కుమార్ రాజాతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలోని రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత నేను తీసుకుంటాను. పట్టిసీమ పంపుల్ని గత ఐదేళ్ల పాటు గాలికి దిలేశారు. గేట్లకు గ్రీజు కూడా పూసే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయో చూశాం. పులిచింతల లాంటి పథకాన్ని అవస్థల్లో పడేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చూసి వర్షాలు కూడా సమృద్ధిగా కురిశాయి. శ్రీశైలం నుండి నీరు విడుదలయ్యాయి. నాగార్జున సాగర్ నిండింది, ఇవన్నీ రైతాంగానికి ఎంతో సంతోషాన్నిచ్చే విషయాలు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో కూడా కృష్ణా డెల్టా సమస్యల్ని లేవనెత్తుతానని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వం చేసిన పాపాల కారణంగా జిల్లాలో తాగునీటి కోసం కూడా అవస్థలు పడాల్సి వచ్చింది. వ్యవసాయం దుర్భరంగా తయారైంది. కాల్వల్లో మట్టి, పూడిక తొలగించకపోవడం, డీ సిల్టింగ్ చేయకపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి. దాదాపు 40 టీఎంసీల నీరు నిల్వ ఉండే పులిచింతలలో కేవలం 0.8 టీఎంసీలున్నాయి. సాగర్, శ్రీశైలంలో నీరు నిల్వ లేకుండా పడేశారు. కృష్ణా డెల్టాలోని చివరి ఎకరాకు కూడా నీరందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. నీటి నిర్వహణ సరిగా లేకపోవడంతోనే అవస్థలు ఎదురవుతున్నాయి. నీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పనులకు కూడా జగన్ రెడ్డి బిల్లులివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుండి పులిచింతల ప్రాజెక్టుకు 10 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన 2014 చట్టం ప్రకారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కార్యాలయాన్ని విజయవాడకు మార్చాలని ఏకగ్రీవముగా తీర్మానం చేశారు. కృష్ణ డెల్టాలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో లస్కర్లను నియమించేందుకు సమావేశంలో తీర్మానం చేశారు గన్నవరం నియోజవర్గంలో పోలవరం కుడి కాలవను 37.2 కిలోమీటర్లు, ఏలూరు కాల్వకు అనుసంధానాన్ని గన్నవరం ఎమ్మెల్యే ప్రతిపాదించిన మేరకు రూ.32.10 కోట్లను వెంటనే మంజూరుకు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తీర్మానించారు. కృష్ణ డెల్టాలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. పంటలు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆమేరకు అండగా నిలుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుగడువు ఆగస్టు 5 వరకు పొడిగింపు - బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇప్పటివరకు రాష్ట్రంలో 10 లక్షలు మచిలీపట్నం నియోజకవర్గంలో 7 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని జనసేన నియోజకవర్గ ఇంచార్జి బండి రామకృష్ణ పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు ఆగస్టు 5 వరకు పొడిగించిన సమయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీతో ముగిస్తున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు "ఆగస్టు 5" వరకు పొడిగించారని రామకృష్ణ తెలిపారు జనసేన పార్టీ క్రియాశీలక లిఆన్లైన్ యాప్ కలిగిన వాలంటీర్స్ నియోజకవర్గ పరిధిలో అన్నిచోట్ల సభ్యత్వ నమోదుకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్మిక కర్షక సోదరులకు అండగా ఉంటుందని 5.లక్షల రూపాయలు ప్రమాదంలో మరణించిన వారికి లేదా పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి బీమా రూపంలో అందుతుందని ప్రమాదంలో గాయపడి అవయవాలు కోల్పోయిన వారికి 2.లక్షల 50 వేలు గాయపడిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వంతో పాటు బీమా వర్తిస్తుందని తెలిపారు. మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డంరాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందుచూపుతో ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యత్వాలు నాలుగో విడత జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ నేతృత్వంలో మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో ప్రతిష్టాత్మంగా తీసుకున్నామని గతంలో కన్నా అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని ఇప్పటివరకు దాదాపుగా 7.వేలకు సభ్యత్వాల నమోదు పూర్తయిందని గడువు ముగింపు లోపు మచిలీపట్నం నియోజవర్గ ఇంచార్జ్ లిబండి రామకృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో కృష్ణాజిల్లాలో మచిలీపట్నం నియోజకవర్గం అగ్రస్థానంలో ఉంటుందని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


# మెగా ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డుల ప్రధానం





**హైదరాబాద్, కలంకౌంటర్ :** మెగా ఎంటర్ప్రైజెస్ స్వర్ణ నంది, కలకర్ సేవ రత్న అవార్డ్స్ కార్యక్రమం పి .శిరీష రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ పారిశ్రామిక సినీ టీవీ ప్రాముఖ్య ముఖ్య అతిథి లు పురాణం సతీష్ కుమార్, ఎం ఎల్ సి , జెమినీ సురేష్, ఫిల్మ్ యాంకర్, రుద్ర శ్రీనివాస్, ఫిల్మ్ డైరెక్టర్, రుద్ర స్టూడియో రుద్ర ఈవెంట్స్ యం డి, భార్గవ్, ఫిల్మ్ యాక్టర్, యాంకర్, అను ప్రసాద్, హెల్త్ ఫిట్నెస్ మరియు మోటివెటర్ , మీడిడ్డిడి శ్యామ్ సుందర్ గారు ప్రెసిడెంట్ మల్లికార్జున్ అన్న సత్ర సంగం శ్రీశైలం .ముఖ్య అతిథిదులుగా విచ్చేసి వారి చేతుల మీదగా అవార్డ్స్ ను అందచేసి ఘన సన్మానంతో ఘనంగా సత్కరించడం జరిగింది.మెగా ఎంటర్ప్రైజెస్ శిరీష రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అనుకున్నట్లుగా ఎంతో ఘనంగా మెగా ఎంటర్ప్రైస్ 5 వ అవార్డ్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశాం ముఖ్య అతిథులందరికీ, నాకు సపోర్ట్ గా నిలిచిన వాళ్ళందరుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ శిరీష రెడ్డి తెలిపారు.

# బెరాక ప్రార్థనా మందిర వ్యవస్థాపకులు బట్లంకి సత్యనారాయణ కన్నుమూత



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నం బెరాకా ప్రార్ధన మందిర వ్యవస్థాపకులు దైవ సేవకులు బ్రదర్, బట్లంకి సత్యనారాయణ (76) మంగళ వారం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన వీరాస్వామి బాపనమ్మ దంపతులకు 5 గురు కుమారులు 3, కుమార్తెలు ఐదో వసంతానం సత్యనారాయణ. 1948 ఆగస్టు 15 జన్మించిన ఈయన జీవిత బీమా చిరు ఉద్యోగుగా జీవితం సాగిస్తూ బెరాక మందిరము నిర్మించి భార్య భారతి విజయలక్ష్మితో కలిసి దేవుని పరిచర్యలు అలుపెరుగని దైవ వాక్య పరిజ్ఞానం ద్వారా ఎందరికో సహాయం అందించారు. సత్యనారాయణ కి కుమార్తె ఒక కుమారుడు పాస్టర్. పి కిరణ్ పాల్. స్థానిక జిల్లా కోర్టు సెంటర్ నందు ఉన్న బెరాకా ప్రార్థన మందిరం నందు పార్థివ దేహం ప్రజాసందర్శనార్థం ఉంచబడునని గురువారం మధ్యాహ్నం అంతిమయాత్ర నిర్వహించడం జరుగుతుందని బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి.ఎస్ కిరణ పాల్ తెలియజేశారు

# టి ఆర్ ఆర్ గ్రౌండ్ లో యువతకు ఆటలాడుకునేందుకు సౌకర్యం కల్పిస్తా - ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణానికి చెందిన పెద్దసంఖ్యలో యువకులు, సోమ వారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. TRR ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్, గతంలో విశాలంగా ఉండి, ఆటలు ఆడుకోవడానికి చాలా సౌకర్యంగా ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనాలు నిర్మించడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వల్ల గ్రౌండ్ విస్తీర్ణం బాగా తగ్గిందని, ఆ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని ఆటలాడుకోవడానికి తగిన వసతి కల్పించాలని యువకులంతా ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలేజీ ప్రిన్సిపల్ తో మాట్లాడి, యువతకు సౌకర్యంగా ఉండేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులు పంపిణీ చేసిన..అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్



**బాపట్ల, కలంకౌంటర్ :** సూర్యలంక సముద్ర తీరంలో ఎంతోమంది ప్రమాదవశాస్తూ మునిగిపోతూ మరణించే వారిని కూడా కాపాడి వారికి పునర్జన్మను ఇస్తున్న గజ ఈతగాళ్లను మనం ఎంతైనా అభినందించాలని, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువమంది బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించడానికి అనేకమంది భక్తులు యాత్రికులు శని ఆదివారాలు వచ్చాయంటే సూర్యలంక బీచ్ కళకళలాడుతూ ఉంటుంది. సరదాగా కుటుంబ సభ్యులతో హాయిగా ఆహ్లాదకరంగా గడపడానికి బీచ్ కి అనేకమంది సందర్శిస్తూ ఉంటారు.. అయితే ప్రస్తుతం కాలంలో సూర్యలంక సముద్ర తీరంలో కొంతమంది యువకులు సముద్రంలో కొట్టుకుపోయి మరణించిన విషయం చాలా బాధాకరమని ఇటువంటి ప్రమాదలు జరగకుండా సూర్యలంక బీచ్ లో గజ ఈతగాళ్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేశారు.. సూర్యలంక బీచ్ లో వేలాదిమంది వస్తుంటారు. అయితే గజ ఈతగాళ్లను గుర్తుపట్టేందుకు వారికి సిమ్మింగ్ డ్రస్సులను అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ సూర్యలంక తీరంలో 20 మంది గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, పొట్నూరి బాలకృష్ణ, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, పులిగడ్డ శ్యాంప్రసాద్, కర్పూరపు శ్రీనివాసరావు, వేదాంత డెవలపర్స్ సోమశేఖర్, మెరైన్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు...

# గుంటుపల్లి తులసి కుమారి ఆధ్వర్యంలో.. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బాపట్ల, కలంకౌంటర్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం గుంటుపల్లి తులసి కుమారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసినారు. జనసేన పార్టీ నాయకులు: ఈ కార్యక్రమంలో కారుమూరు ఆంజనేష్, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, విష్ణు మొలకల చంద్రమోహన్, ఆరుమాళ్ళ సుజిత్, ధర్మారావు, బాలాజీ, శ్రీనివాసరావు, రామారావు , ఫ్రూట్స్ కొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# చెమిడిదపాడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం గడపకు 40 వేలు విరాళం

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు కు చెందిన కంద్రాతి గోపాలరావు,కమలమ్మ ల కుమారుడు కంద్రాతి వెంకట సుబ్బారావు(రామబంటు),కోడలు ఓరుగంటి వెంకట శైలజ,మనవళ్ళు వెంకట నాగార్జున అనుదీప్, వెంకట సాయితేజ అనురూప్.వారు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం ప్రధాన ద్వారం గడప కు 40వేల రూపాయలు విరాళం ప్రకటించారు. అందులో భాగంగా మంగళ వారం 30 వ తేదీన 10వేల రూపాయలు ఫోన్ పే ద్వారా పంపడం జరిగింది. వారికి ఆ సీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్న సమేత శ్రీ సువర్చలా పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు.





## స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో అడి కృత్తిక అభిషేకం, పూజ కార్యక్రమం నిర్వహించారు.

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# వైభవంగా కావడి సేవ ఉత్సవం







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మేక వారి పాలెం లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆడికృత్తిక కావడి సేవ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రాబర్ట్ సన్ పేట శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి జిల్లా పరిషత్ సెంటర్లోని శ్రీ వినాయకుడి గుడి వరకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పంచలోహ విగ్రహాల ఊరేగింపు పాలు, నెయ్యి, తేనే తదితర పంచామృత ద్రవ్యాలు, పన్నీరు చందనము వంటి సుగంధ ద్రవ్యాలు, విభూతి, వివిధ రకాల పుష్పముల కావిళ్ళతో వాయిద్యాలు, కోలాట ప్రదర్శనల మధ్య భక్తుల పాదయాత్రతో అంగరంగ వైభవంగా సాగింది. మేకవారి పాలెం లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి కావిళ్ళతో భక్తులు చేరుకున్న అనంతరం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. సుమారు 600 మంది దంపతులు కావడి సేవలో పాల్గొన్నారు. భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు అభిషేక సేవలను దర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com